విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఏళ్ల తరబడి పూరిళ్లే ఆధారం

కూతవేటు దూరంలో శ్మశానం
పట్టించుకునే నాథుడే కరువు
నివేశన స్థలాలు మంజూరు చేయాలి
బాధితులకు సీపీఐ అండ

విశాలాంధ్ర-పీసీపల్లి: రెక్కాడితే గాని డొక్కాడని జీవితం వారిది. ఏడాది మొత్తం పనికి వెళితేనే కుటుంబ పోషణ జరిగితేనే ఓ ముద్ద తింటారు. ఒక్కరోజు పనికి వెళ్లలేదంటే ఆ రోజు పస్తులు ఉండాల్సిందే... ఇలాంటి దుర్భరమైన జీవనాన్ని కొనసాగిస్తున్న 15 కుటుంబాలపై అధికారులు చిన్న చూపు చూస్తున్నారు. ఆధార్ రేషన్ కార్డులు ఆ గ్రామంలోనే ఉండి గ్రామ పౌరులై ఉన్నప్పటికీ జగనన్న నివేశస్థలాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారుల వారికి నివేశ స్థలాలు కూడా ఇవ్వలేదు. పీసీపల్లి మండలంలోని రామాపురం గ్రామం నుండి గుదేవారిపాలెం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో సుమారు 15 పాములు పట్టే కుటుంబాలు 20 ఏళ్లకు పైగా పూరి గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఈ కుటుంబాలది. గుదేవారిపాలెం పంచాయతీ పరిధిలోని రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు కలిగి ఉన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు చిన్న చూపు వలన ఆ కుటుంబాలు నేటికీ పూరి గుడిసెలలోనే మగ్గిపోతున్నాయి. జగనన్న నివేశ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం చిన్న చూపు వలన వారికి నిరాశ తప్పడం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ నివేశ స్థలాలు, పక్కా ఇల్లు నిర్మిస్తామని గొప్పలు చెప్పుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని వారు వాపోతున్నారు.

బాధితులకు సీపీఐ అండ

20 ఏళ్లుగా పూరి గుడిసెల్లో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న వీరికి సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అండగా నిలిచింది. అందరూ ఉన్నచోట ఉండకూడదు అనే ఒక్క నెపంతో ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం లేదని ఇప్పటికైనా అధికారులు 15 కుటుంబాలను గుర్తించి వీరికి వెంటనే ఇంటి నివేదిక స్థలాలు జగనన్న కాలనీలు మంజూరు చేయాలని అర్హులైన వారికి సాగు భూమి పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీపి రామారావు అన్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, జగనన్న కాలనీలకు రూ 5 లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్చి రెండవ తేదీ విజయవాడలో జరుగు సిపిఐ మహాధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుండా బత్తిన రమణయ్య, ఆరెతోటి చిన్న బ్రహ్మయ్య, పోలా యేసురత్నం, పోలా కోటమ్మ, పోలా షకీలా, పోల అబ్రహం, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్లుగా నరకం

15 ఏళ్లుగా నరకం అనుభవిస్తున్నాం. ఒకవైపు విషసర్పాల దాడి, మరోవైపు కూత వేటు దూరంలో శ్మశానం ఉండడంతో భయంతో జీవనం గడపాల్సి వస్తుంది. విష సర్పాలు దాడి చేయడంతో గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి. ఓట్లు అడగడంలో ముందుండే నాయకులు అనంతరం మమ్మల్ని పట్టించుకోవడం లేదు. కనీస సౌకర్యాలు లేక అల్లాడిపోతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి నివేశ స్థలాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాం. **-పోలా బ్రహ్మయ్య, రామాపురం**

వర్షం వస్తే కష్టం

పూరి గుడిసెలు కారుతుండడంతో పైన పరజాలు కప్పుకుని జీవనం సాగిస్తున్నాం. గ్రామ పౌరులమై ఉండి గ్రామంలోని ఆధార్ కార్డులు రేషన్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ మాపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. కూలికి పోతేనే పొట్ట నిండుతుంది. లేదంటే ఆరోజు అందరం పస్తులే. ఎన్నికలు వస్తేనే మేం గుర్తుకు వస్తాం. లేదంటే మా వద్దకు వచ్చే వారు ఎవరు ఉండరు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం చొరవ చూపాలని కోరుకుంటున్నాం. **-పోలా రోశమ్మ, రామాపురం**

22న కొనకనమిట్ల మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-కనకనమిట్ల: కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22 తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ అధ్యక్ష తన జరుగుతుందని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరుగుతుందన్నారు. ఈ సమావేశా నికి జడ్పిటిసి సభ్యుడు ఎంపీటీసీ సభ్యులు అన్ని పంచాయతీల సర్పంచులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో విధిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

24న అర్ధవీడు పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-అర్ధవీడు: ఈ నెల 24న అర్ధవీడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ టి వీరభద్రాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి మేడూరి వెంకట్రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులు హాజరు కావాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కొత్త ప్రతిపాదనలకు అవకాశం లేదని తెలిపారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో రజనీష్ ప్రతిభ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఈ నెల ఫిబ్రవరి 14వ తారీకు నుండి 18 తారీకు వరకు కోల్ కతాలో జరిగిన 43వ జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్ షిప్ పోటీల్లో 35 సంవత్స రాల విభాగంలో మార్కాపురం కమలా హై స్కూల్ పి.ఈ.టీ. యస్.రజనీష్ హైజంప్‌లో 160 సెంటీమీటర్లు జంప్ చేసి 3వ స్థానం సాధించి ఇంటర్ నేషనల్ లెవల్ 2023 నవంబర్ నెలలో ఫిలిప్పీన్స్‌లో జరగ బోవు పోటీలకు ఎంపికయ్యారు. వీరిని రాష్ట్ర సెక్రటరీ రాంప్రసాద్ మరియు రాష్ట్ర చైర్మన్ రాజ శిఖామని, ప్రకాశం జిల్లా సెక్రటరీ శివశంకరరావు మరియు కమలా హైస్కూల్ సీబీఎస్ఈ కరస్పాండెంట్ పి పవన్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్, ఎస్ఐ షరీఫ్, స్కూల్ స్టాఫ్ అందరూ సన్మానించి అభినందించారు.

మద్దిశెట్టిని సన్మానించిన శ్రీనివాస్‌రెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు: దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్ సోదరుడు, దర్శి వైసీపీ నేత మద్దిశెట్టి శ్రీధర్‌ను సోమ వారం తాళ్లూరు మండలం సచి వాలయాల కన్వీనర్ వై శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైసీపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు మండల సచివాలయాల కన్వీనర్ పదవిని ఇచ్చినందుకు తాళ్లూరు మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి శ్రీధర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, బెల్లంకొండవారిపాలెం ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, దర్శి వైసీపీ నాయకులు జి యల్లమందారెడ్డి పాల్గొన్నారు.

తారకరత్న స్నేహం మరువలేనిది: కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం: తమ కుటుంబంతో ఎంతో ఆప్యాయంగా ఉండే శ్రేయోభిలాషుల్లో సినీ హీరో నందమూరి తారకరత్న ముఖ్యుడని ఆయన మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు అన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్న కాలంలో తారకరత్న కనిగిరి వచ్చి తన కార్యాలయంలో గంటల సేపు ముచ్చటించారని ఆమధుర స్మృతులు ఎప్పటికీ తన మదిలో జ్ఞాపకంగా ఉంటాయని పేర్కొన్నారు. తారకరత్న లేని లోటు తీర్చలేమంటూ కుటుంబ సభ్యులకు తన ప్రఘాడ సంతాపం తెలియజేసారు.

పాఠశాలల మూసివేత ఆలోచన విరమించుకోవాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం: పిల్లల సంఖ్య తక్కువగా ఉందనే కారణంగా పాఠశాలలు మూసివేయాలనే ఆలోచన వెంటనే విరమించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సిఎస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఒక ప్రకటనలో తెలియచేశారు. విలీనం పేరుతో పాఠశాలల్లో ఉన్న 3,4,5 తరగతుల విద్యార్థులను హై స్కూల్‌కు పంపించి ఇప్పుడు మరలా పిల్లలు తక్కువగా ఉన్నారని చెప్పడం దారుణంగా ఉందని, ఇలాంటి గందరగోళ పరిస్థితులు సరిదిద్దాలని వారు తెలిపారు. అనేక ప్రాథమిక పాఠశాలల్లో నాడు నేడు ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వృధాగా మారిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కావున పాఠశాలల మూసివేత ఆలోచన విరమించు కోవడమే కాక విలీన ప్రక్రియ ను కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా కందుకూరి జన్మదినం

విశాలాంధ్ర-సంతనూతలపాడు: జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు) కార్యకర్తలు అభిమానులు నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులకు పంచిపెట్టారు. జనసేన పార్టీ నాయకులు శాలువకప్పి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు దగ్గుపాటి శ్రీను, చిన్న రాజాలు ఉమా మనోవికాస కేంద్రము మరియు సూర్య దివ్యాంగుల ట్రస్ట్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ జన సేన కార్పొరేటర్ మలగా రమేష్, జన సేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణా, టీడీపీ నాయకులు పగిడి రాములు, పసల శ్రీను, ఒంగోలు పట్టణ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, జన సేన పార్టీ ఒంగోలు నగర కార్యదర్శులు కందుకూరి వాసు, ఇంకొల్లు శ్రీమన్నారాయణ, 41 వ డివిజన్ అధ్యక్షులు పి.శ్రీనివాస పవన్,42 డివిజన్ అధ్యక్షులు చల్ల కృష్ణ, జన సేన నాయకులు మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా 'వంకా'... నేతల హర్షం

విశాలాంధ్ర-మార్కాపురం: త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల కొటా నుండి వైసీపీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ చైర్మన్ వంకా రవీంద్రనాథ్ పేరును నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించడం పట్ల రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎంతో సమర్ధవంతమైన నాయకునిగా గుర్తింపు తెచ్చుకొని, మరోవైపు ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ ద్వారా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న రవీంద్రనాథ్‌కు ఎమ్మెల్సీగా అభ్యర్థిగా ప్రకటించడం శుభ పరిణామమని అన్నారు. నేడు వైసీపీ ప్రకటించిన 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో 11 మంది బిసిలు,ఇద్దరు ఎస్సిలు, ఒకరు ఎస్టీ ఉన్నారంటే అట్టడగు వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతటి సముచిత గౌరవాన్ని కల్పిస్తున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో 247 ఎంపిపి, జిల్లా పరిషత్ చైర్మన్ పోస్టులలో 46 శాతం బీసీలకు అవకాశం కల్పించిన ఘనత వైసీపీకె దక్కుతుందని అన్నారు. గతంలో ఏ పార్టీ గాని, ఏ పాలకవర్గం గాని ఈ విధంగా అట్టడుగు స్థాయి వర్గాలకు ప్రభుత్వ పదవుల్లో నామినేటెడ్, ఎమ్మెల్సీ, మంత్రి పదవుల్లో భాగస్వామ్యం కల్పించిన పాపాన పోలేదని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంకా రవీంద్రనాథ్‌కు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వైసీపీ నాయకులు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పోరేట్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

పంటలకు ఘన జీవామృతం మేలు: ఏఓ

విశాలాంధ్ర-తాళ్లూరు: ఘనజీవామృతం పంటలకు అమృతం లాగా పనిచేస్తుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో సోమవారం రైతు భరోసా కేంద్రం నందు ఏపీ సంఘ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమంలో ఘన జీవామృతం తయారీ విధానాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలలు, పంటలు, పర్యావరణం, ఆరోగ్యం సక్రమంగా ఉండడానికి ఘనజీవామృతం చాలా చక్కగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

నాటు ఆవు పేడ, మూత్రం, బెల్లం, పుట్ట మట్టి, తదితర వాటి మిశ్రమాన్ని ముద్దలుగా చేసి నీడలో 7 రోజులు ఎండబెట్టి, తదుపరి వాటిని పొడి గోనె సంచుల్లో నిల్వ చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఆరు నెలల వరకు ఇది నిల్వ ఉంటుందని ఆయన సూచించారు. ఎకరాకు 100 కిలోల వంతున దక్కి దున్నే సమయంలో ఉపయోగించాలని, తర్వాత పంట సాగు చేసిన పిదప ఒక నెలలోపు పంటసాళ్లలో దీనిని ఉపయోగించినట్లయితే ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తి అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సాగు మండల ఇంచార్జ్ నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను, ఐసిఆర్‌సిలు నరేష్, మురళి, కోటి, రవి, సుశీల, శ్రావణి, రైతులు ఎల్ శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శబ్దకాలుష్యం చేస్తున్న వాహనాల సీజ్

విశాలాంధ్ర-గిద్దలూరు: జిల్లా ఎస్పి మలిక గర్గ్ ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలో సౌండ్ పొల్యూషన్ చేస్తున్న వాహనాలను స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం గిద్దలూరు ఎస్సై బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో సౌండ్ పొల్యూషన్ చేస్తున్న వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేశారు. దాదాపుగా 10 ద్విచక్ర వాహనాలు (బుల్లెట్) సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్న కొన్ని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి సైలెన్సర్లను తొలగించారు. ద్విచక్ర వాహనాల కంపెనీలు ఇచ్చే సైలెన్సర్లను తొలగించి వాటి స్థానంలో ఫ్యాషన్ కోసం సౌండ్ పొల్యూట్ అయ్యేలా ఏర్పాటు చేసుకున్న సైలెన్సర్లను తొలగించి, ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే సీజ్ చేసిన పరికరాలను కోర్టుకు అప్పగిస్తామని సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానాయుడు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానాయుడు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి పట్టణంలోని పొదిలి రోడ్డులో గల కేటీఆర్ టెక్నో స్కూల్ ఆవరణలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులను కేటీఆర్ విద్యాసంస్థల చైర్మన్ కుం దూరు తిరుపతిరెడ్డి సోమవారం పరిశీలించారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు ఉండడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. తిరుపతి రెడ్డి దగ్గరుండి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే పూర్త యిన యాగశాల నిర్మాణాన్ని పరిశీలించిన తిరుపతిరెడ్డి, ఆలయంలో చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈనెల 26 నుండి జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సరస్వతి దేవి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో నిర్వహించేందుకు కమిటీల రూపకల్పనకు సమాయత్తం అవుతున్నారు. ఇస్కాన్ ఇంటర్నేషనల్ సభ్యులు గుత్తి శ్రీధర్, శ్రీ సాయిబాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

'కిమ్స్' ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అలాగే, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ, విష జ్వరాలు లాంటి వ్యాధులకు వైద్యులు పేషంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. రోగ నిర్ధారణ జరిగిన 80 మంది పేషంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని అని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని, కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 360 మందికి పైగా చికిత్స అందించారు. ఈ క్యాంపు నందు డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ ప్రీతి, రాణి, మాజీ సర్పంచ్ కోయి హనుమయ్య, గ్రామ సర్పంచ్ బత్తుల రవీణ, తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ అభివృద్ధి కమిటీల సమావేశం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: మండలంలోని నాలుగు ప్రాథమిక వైద్యశాలల అభివృద్ధి కమిటీ సోమవారం నిర్వహించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీల చైర్మన్, ఎంపీపీ, నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్లుగా ఉన్న ఎంపీడీవో, తాసిల్దార్‌తో ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రస్తుతం జలుబు ఇన్ఫెక్షన్ బారిన పడే వారి సంఖ్య ఎక్కువగా ఉందని దానిపై ఎప్పటికప్పుడే ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నాగులప్పలపాడు డాక్టర్ వనారియల్, పోతవరం డాక్టర్ కులదీప్, అమ్మనబోలు డాక్టర్ నాగేశ్వరరావు, తిమ్మసముద్రం డాక్టర్ సువర్ణరాజుకు తదితరులు ఉన్నారు.

దరఖాస్తులన్నింటినీ 23నాటికి క్లియర్ చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులన్నింటినీ ఈ నెల 23వ తేది నాటికి క్లియర్ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లా కలెక్టర్లతో సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా జిల్లాలో చేపడుతున్న చర్యలను జాయింట్ కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్ వివరించారు. నకిలీ ఓటర్లను, డూప్లికేట్‌లను గుర్తించి వెరిఫికేషన్ చేసి వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎంసిసి బృందాలకు వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా దృష్టి పెట్టామన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, సందీప్కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా తదితర అధికారులు పాల్గొన్నారు.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఇటీవల కాలంలో వందే భారత్ ఎక్స్ప్రెస్ పై జరుగుతున్న రాళ్ల దాడి దృష్ట్యా గుంటూరు ఆర్‌పిఎఫ్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ ఆదేశాల మేరకు నంద్యాల ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వి భాస్కర్ తరుపున గిద్దలూరు ఔట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కానిస్టేబుల్ డి .చెన్నకేశవులు కృష్ణంశెట్టి పల్లె రైల్వే స్టేషన్ వద్ద దేశంలో జరుగుతున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ పై జరుగుతున్న రాళ్ల దాడి గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎలిజిబెత్ దాసరి అబ్రహం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ఆకతాయిలు మన దేశంలో ప్రయాణిస్తున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ పై ఇటీవల కాలంలో కొంత మంది రాళ్లదాడులు చేస్తున్నారని ఈ విధంగా తెలిసి తెలియక రైళ్లపై రాళ్ల దాడులు చేయడం వలన రైల్వే శాఖ వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం వలన వారి భవిష్యత్తు నాశనమవుతుందని తెలియజేశారు. దీనిలో భాగంగా గిద్దలూరు ఆర్‌పీఎఫ్ పోలీసులు మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి రైల్వేలు జాతీయ సంపత్తి అనీ వాటి పై రాళ్ల దాడిచేయడం వలన రైల్వే సంపత్తికి భారీగా నష్టం వాటిల్లుతుందని మరియు రైల్వేలో ప్రయాణించే ప్రయాణీకులకు ప్రాణ హాని జరుగుతుందని, ఎవరైనా అట్టి చర్యలకు పాల్పడినట్లయితే రైల్వే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని అవగాహనా సదస్సు చేపట్టినారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, డి కృపాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఈ.ఏ. నెం :1/2023 ఇన్ ఈ.పీ నెం : 12/2019

బిట్వీన్ :
పానుగంటి చెంచు సుబ్బారావు - పిటీషనర్/డి. హెచ్.ఆర్
వర్సెస్
సింగరి రామయ్య - రెస్పాండెంట్/ జె.డి.ఆర్
టు,
సింగరి, రామయ్య తండ్రి వెంకట సుబ్బయ్య, వయస్సు 48సం॥ హిందూ, వ్యాపారం, నివాసం, డోర్‌నెం : 5-23 బంగారమ్మ గుడి ఎదురుగా, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పిటీషనర్ ఈ.పీ డిక్రి పరిహారం నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినారు. కావున సదరు ఈ.పీలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక నిరాకరించినారు. మీకు హాజరగు నోటీసు నిమిత్తం **27- 02-2023వ** తేదీన వాయిదా వేసినారు. సదరు తేది **ఉదయం 10.30గం॥లకు** మీకు గాని, మీ తరఫు వకీలు ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకొననని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 27-02-2023
// కోర్టు వారి అనుమతితో//
డి.చిన్న హనుమానాయక్
న్యాయవాది, మార్కాపురం.

'మాదక ద్రవ్యాలపై వ్యతిరేక ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్: యంపీజే ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై వ్యతిరేక ఉద్యమం ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఫిబ్రవరి 20 నుండి మార్చి రెండో తేదీ వరకు 10 రోజుల ఉద్యమాన్ని చేయాలని తలపెట్టింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) ఆధ్వర్యంలో "యువత మేలుకో- భవితను మలచుకో- డ్రగ్స్ ను వదులుకో" అనే నినాదంతో మత్తు పదార్థలకు వ్యతిరేకంగా ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయం. యంపీజే ఆశాయలకు అనుగుణంగా ఈ కార్యక్రమం ఉన్నందున కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తలపెట్టింది. ఇందులో ముఖ్యంగా విద్యాసంస్థల్లో సమావేశాలు నిర్వహించడం, సామాజిక వేత్తలు మరియు యువతతో గెట్ టు గెదర్ కార్యక్రమాలు నిర్వహించాలని నిర?యించింది. అందులో బాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురం యంపీజే శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇస్లాంపేట ఆఫీసులో దీని యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేస్తూ..నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయంగా ముఖ్యంగా మన రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం జోరుగా సాగుతుండటం బాధకరమైనదని, వీటి భారినపడి యువత వ్యసనాలకు బానిసలవడమే కాకుండా శారీరక, మానసిక రుగ్మతలకు గురై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయని అన్నారు. భారత్లోని ప్రతి 20 మందిలో ఒకరు ఆల్కహాల్, ప్రతి 40 మందిలో ఒకరు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని అధ్యయన నివేదికలు తెలుపుతున్నాయని అన్నారు. ఈసందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ మద్య నిషేధం చెయ్యాలని డిమాండ్ చేశారు. తదనంతరం యంపిజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ సమాజంలో ఒంటరి తనానికి భరించలేకనో, కుటుంబ, ప్రేమ వ్యవహారాల్లో ఎదురుదెబ్బలు తగిలిన యువత వివిధ రకాల ఒత్తిళ్లకు గురై మాదకద్రవ్యాలకు దాసోహం అంటుందని, రోజు రోజుకు మారుతున్న ఆదినాధునిక జీవన విధానం అన్నిటికంటే స్వతహాగా అలవాటు చేసుకున్న బాధలతో యువత పెడమార్గంలో ప్రమాదం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పఠాన్ మహబూబ్ ఖాన్, షేక్ జహీర్ రాజ్ మరియు పట్టణ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ అయ్యూబ్ ఖాన్, మీరావలి, రసూల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక కేంద్రం తరలింపు నిలిపివేయాలి

కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్

విజయవంతంగా ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా కేంద్రంలో ఒంగోలులోని జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం డాట్ సెంటర్ ఏరువాక కేంద్రాన్ని తరలించడానన్ని ప్రభుత్వం వెంటనే నిర్మించుకోవాలని కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా రంగారావు మాట్లాడుతూ ఒంగోలు ఏరువాక కేంద్రం తరలింపు అంటేతూర్పు ప్రాంత వ్యవసాయ దారులకు, సాంకేతిక సలహాలు, యాజమాన్య మేడవెంపులు, చీడపీడల నుండి పంటల రక్షణకు అవసరమైన సంప్రదింపులు, సలహాలకు రైతులను దూరం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు. జిల్లాలో పొగాకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి దేశంలోని ఎక్సైజ్ డ్యూటీల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెట్టే ప్రకాశం జిల్లా రైతాంగానికి వ్యవసాయ సలహాలు, సంప్రదింపులు దూరం చేయటం ఎంతవరకు సబబు అన్నారు.ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ దర్శి లో కెవికె ఉన్నదని నెపంతో ఒంగోలులోని ఏరువాక కేంద్రాన్ని పల్నాడు జిల్లా నరసరావుపేటకు తరలించడం సరికాదన్నారు. సుబాబుల్, జామాయిల్ రైతు సంఘం నాయకులు కె వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లా భౌగోళికంగా, భూసార పరంగా, వాతావరణ పరంగా వివిధ వైవిధ్యాలతో కూడుకున్నదన్నారు. ఒంగోలు ఏరువాక కేంద్రాన్ని తరలింపు ఇకనైనా మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, మారెళ్ళ శేష సాయి, రైతు సంఘం అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు, ధూళిపాల వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోవిలంపాడులో రాష్టానికి ఇదేం ఖర్మ

విశాలాంధ్ర-సీఎస్‌పురం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కోవిలంపాడులో సాయంత్రం 4 గంటలకు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎస్‌సి మాలకొండయ్య, రవికుమార్, పాలుగుళ్ల వెంకటరెడ్డి, రాజు, వెంకటస్వామి, వెంకటకొండయ్య, తిరుపతయ్య, ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్‌బాషా, తెలుగుయువత నాయకులు పసుపులేటి గురుకృష్ణ, బందారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఆదాయం రూ.24.80లక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం: జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి మహాశివరాత్రి సందర్భంగా ఆదాయం రూ.24,80,656 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఒంగోలు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయం ద్వారా రూ.13,07,529, టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.2,85,140, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.3,76,105, అన్నదానం విరాళం ద్వారా రూ.3,65,259, మహాప్రాకార నిర్మాణంకు విరాళాల ద్వారా రూ.62,927, కళ్యాణ చదివింపుల ద్వారా రూ.18,000, ఇతర విరాళాల ద్వారా రూ.1,65,696 మొత్తం రూ.24,80,656 వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థానం ఫెస్టివల్ చీఫ్ ఆఫీసర్ సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, దేవస్థానం కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదన్, ముడిమాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు ఎమ్మెల్యే రాంబాబు దూకుడు

విశాలాంధ్ర-అర్ధవీడు: గిద్దలూరు ఎమ్మెల్యే దూకుడుగాను ఒకింత ఉత్సాహంగాను కనిపిస్తున్నారు. దాదాపు రెండునెలల వ్యూహాత్మక మౌనం ఫలించినట్లు వుంది. గడప గడప సమీక్షలో విస్పష్ట మైన సానుకూల సంకేతాలు అందాయని తెలుస్తోంది. వీటిల్లో ఎమ్మెల్యే చిరకాల వాంఛ ఒకటి. అభ్యర్థిత్వం మరొకటి. అభ్యర్థిత్వం పై శివరాత్రి ఉత్సవాల్లో తన గంభీర ప్రసంగం ద్వారా ఎమ్మెల్యే ప్రకటించారు. తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసిన చిరంజీవిని స్మరించుకున్నారు. ఎవరేం చేసినా రాంబాబు పారిపోడు. ఇక్కడే నిలబడతాడు. జగన్ అశీసులతో వుంటాడు' అని రాంబాబు ఉద్వే గంతో స్పష్టం చేశారు. ఈ మాటల ద్వారా అటు ప్రత్య ర్థులకు ధిక్కారాన్ని వినిపిస్తూ, ఇటు అభిమాను లను ఉత్సాహపరిచారు. పాతాళ నాగేశ్వర స్వామి, రంగ స్వామి దేవాలయాలకు దేవాదాయ శాఖ, టిటిడి ద్వారా నిధులు తెచ్చామని బాహాటంగా చెప్పడం ద్వారా కేవలం అర్జీలిచ్చి లక్షలు మం జూరు చేయించామని ప్రచారం చేసిన వారికీ చెంప పెట్టు లాంటి సమా ధానం ఇచ్చారు. ఇక బాహాటంగా చెప్ప నది, అభిమానుల ముందు వెలి బుచ్చినది వెలిగొండ లిఫ్ట్ ఇరిగేషన్. వెలిగొండ ప్రాజెక్ట్ నీళ్లు లిఫ్ట్ ద్వారా అర్ధవీడు, వెలగలపాయ లోయకు అందించాలని ప్రజారాజ్యం కాంగ్రెస్లో విలీనమైన అనంతరం పాదయాత్ర చేశారు. అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జీఓ జారీ చేశారు. అది నిర్మాణ రూపంలోకి రాలేదు. దీని సాధనలో జాప్యంపై అభిమానులతో అనేక సార్లు మదన పడినట్లు చెబుతారు. ఇటీవల పాటించిన వ్యూహాత్మక మౌన లక్ష్యాల్లో లిఫ్ట్ ప్రధానమైనదిగా తెలు స్తోంది. గడప గడప సమీక్షలో జగన్ సానుకూలంగా స్పందించారని సమాచారం. ఏప్రిల్లో టెండర్ పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకునే మీ సమస్య పరిష్కారమైందిగా స్పీడ్ పెంచండి అని జగన్ చెప్పారంటున్నారు.

ఎర్రచందనం దొంగల అరెస్ట్... రెండు వాహనాల సీజ్

విశాలాంధ్ర-బేస్తవారిపేట: మండలంలోని పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న 24 ఎర్రచందనం దుంగలను స్వాదీనం చేసుకొని, అయిదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించి, కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా, సిరివెళ్ల మండలం, బోయిలకుంట్ల గ్రామానికి చెందిన బనగానిపల్లి మస్తాన్, మహానంది మండలం, గాజులపల్లి గ్రామానికి చెందిన మేకల పుల్లారెడ్డి, నల్లవారి శంకర్, ఆళ్లగడ్డ మండలం, కొండుపల్లి గ్రామానికి చెందిన గుడిపల్లి ప్రతాప్, కడప జిల్లా, కలసపాడు మండలం, రామాపురం గ్రామానికి చెందిన సాలెపల్లి సుబ్బారెడ్డి లు నెల్లూరు జిల్లా కవలకుంట్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు లీగల్ గా ఎర్రచందనం చెట్లను పెంచుతుండగా రైతులకు తెలియకుండా వాటిని అక్రమంగా కట్ చేసి, వాలేటివారిపాలెం మండలం తిప్పకొండలో అక్రమంగా నిలువ ఉంచారు. అనంతరం 24 దుంగలను అశోక్ లైలాండ్ వాహనంలో నంద్యాలకు తరలించే క్రమంలో పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు నిరోధించే నిమిత్తం ఎస్సై మాధవరావుకు అందిన సమాచారం మేరకు ఎర్రచందనం స్మగ్లర్లు వస్తున్నట్లు తెలిసి సిబ్బంది ఫారెస్ట్ అధికారులతో కలిసి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక అశోక్ లైల్యాండ్ వాహనంలో 24 ఎర్ర చందనం దుంగలు ఉండడడంతో వాటిని స్వాదీనం చేసుకొని, అయిదుగురు దొంగలను అరెస్ట్ చేయడంతో పాటు, దుంగలను, అశోక్ లైలాండ్ వాహనం, మోటార్ సైకిల్ లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం కంభం సీఐ రాజేష్ దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను కోర్టుకు హాజరు పరచగా, రిమాండ్ విధించినట్లు తెలిపారు. త్వరితగతిన కేసును చేధించి ముద్దాయిలను అరెస్ట్ చేసినందుకు సీఐ రాజేష్, ఎస్సై మాధవరావు లను ఎస్పీ మల్లికా గార్గ్ అభినందించిన్నట్లు ఆయన తెలిపారు.

వైసీపీ పాలనలో భ్రష్టుపట్టిన వ్యవస్థలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని టీడీపీ నియోజవకర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని అడివి పంచాయితీ పరిధి దానవాయిపేట గ్రామంలో గ్రామస్తులతో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పార్టీ ఇచ్చిన సర్వే పత్రాలలో నింపి తెలుగుదేశం పార్టీ ద్వారా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ ప్రజల కోసం పని చేయాల్సిన అధికారులను ప్రతిపక్ష పార్టీల మీద కక్ష్య సాధింపు చర్యలకు వాడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ బెదిరింపు ధోరణితో చంద్రబాబు నాయుడు కష్టపడి తీసుకొచ్చిన పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఖరితో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరూ కూడా ఇదేమి ఖర్మ అనుకొనే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకవ్వాలి: బాచిన

విశాలాంధ్ర-బల్లికురవ: సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేసి వచ్చే ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గృహ సారథులు, కన్వీనర్లు పనిచేయాలని శాపు నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణచైతన్య సూచించారు. సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన గృహ సారధులు,కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించి ప్రచార సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు వారి నుండి అపూర్వ సందన లభించిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 98 శాతం హామీలు గడిచిన మూడున్నరేళ్లల్లో నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైసీపీనేనన్నారు. ప్రజలు నుండి సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి వారు లేక ప్రతిపక్షాలు ఎల్లో మీడియాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని దుయ్యబెట్టారు. వచ్చే ఎన్నికలలో అద్దంకిలో వైసీపీ జెండా ఎగరవేసి సీఎం జగనన్నకు కానుకగా ఇద్దామనీ, ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలన్నారు.గృహ సారథులు, కన్వీనర్లు వచ్చేనెల 18వ తేదీ నుండి 25వ తేదీ లోపు ప్రతి గృహాన్ని సందర్శించి వారితో మమేకమై ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, గత ప్రభుత్వాలకి మన ప్రభుత్వానికి గల తేడాని వివరించాలన్నారు.

అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-బాపట్ల: జిల్లాలో స్పందన అర్జీలను గడువులోగా పరిష్కా రానికి చర్యలు తీసు కోవాలని ఇంచార్జీ కలెక్టర్ కె.శ్రీనివా సులు అధికారులను ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రభుత్వం విధించిన సమయంలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజా సమస్యలపై పదే పదే వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీ శివ జ్యోతి, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశు సంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ విలీమ్స్, డి.ఎం శ్రీలక్ష్మీ, డి.ఎం.హెచ్.ఓ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-చీరాల: ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమ ణారెడ్డి తెలిపారు. సోమవారం తోటవారిపాలెం పంచాయతీలో కావూరి బాజిరెడ్డి అనే రైతు స్ప్రింక్లర్స్ పైపులకు ఆర్బికేలో దరఖాస్తు చేయగా ఫీల్డ్ వేరిఫికేషన్‌కి వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి ఆ భూమిలో వ్యవసాయ బోరు ఉందా లేదా భూమి అనుకూలంగా ఉందా లేదా అని పరిశీలించి స్ప్రింక్లర్లు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ కింద రైతులకు స్ప్రింక్లర్స్ పైపులు ఇస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో సుమతి, ఆర్బికే అధికారి ప్రసన్న స్పింకులేర్స్ ఫీల్డ్ ఆఫీసర్ లోకేష్, రైతులు పాల్గొన్నారు.

టెక్నాలజీకనుగుణంగా విద్యార్థులు రాణించాలి

విశాలాంధ్ర-మార్టూరు: నేటి పోటీ ప్రపంచంలో విద్యా ర్థులు టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్‌ని అభివృద్ధి చేసుకోవాలని రాయల్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వీరగంధం శ్రీనివాస రావు అన్నారు. సోమవారం కాలేజ్ 24 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రావి అంకమ్మ చౌదరి శ్రీనివాస విద్యాసంస్థల ప్రధానో పాధ్యాయులు సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అలరిం చాయి. గత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యా ర్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సోము వీర్రాజుకు సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదివారం దోర్నాలలోని మర్మకల వైద్యుడు ఆవులయ్య వద్దకు విచ్చేసిన సందర్భంగా దోర్నాల మండల బిజెపి నాయకుడు షేక్ ఖాసిం వలి తన గృహం వద్ద బిజెపి నాయకుడు సోము వీర్రాజును మర్యాదపూర్వకంగా తన గృహం వద్దకు ఆహ్వానించారు. అతనికి సన్మానం చేసి పూలమాలు వేసి సన్మానించారు. అనంతరం తేనీటి విందును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, పి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి మండలం ఏరువారిపల్లి పాఠశాలలో బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గోపవరపు సుబ్బారెడ్డి కోడలు గోపవరపు రాగిణి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ ప్యాడ్‌లు, పెన్నులు, పంపిణీని చేయడం జరిగింది. అలాగే రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న గ్రామానికి చెందిన జి రమేష్ కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిని చేసారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ డి.వెంకటయ్య ఎంపీటీసీ.రమణారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ ఎంఈవో వి నాగిరెడ్డి, పాఠశాల చైర్మన్ బి.వెంకటరెడ్డి, మూడో వార్డు సభ్యుడు జగన్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు: తాళ్లూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో కే యుగ కీర్తి తెలిపారు. మండల కేంద్రమైన తాళ్ళూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగనుందని ఈ సమావేశానికి జడ్. పి.టి. సి. మారం వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యులు,మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, తదితర కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో హాజరుకావాలని, అదేవిధంగా ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ అధికారులు, తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె తెలిపారు.

వెండి సామాగ్రి బహుకరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం: జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామికి మహాశివరాత్రి సందర్భంగా విజయవాడకు చెందిన వింజం నవ్యశ్రీ తండ్రి లక్ష్మీనారాయణ తల్లి లక్ష్మి రూ.24 వేల విలువ చేసే 320 గ్రాముల శఠగోపంను ఈఓ నర్రా నారాయణరెడ్డికి అందజేశారు. అదే విధంగా కోవిలంపాడు గ్రామానికి చెందిన అరవ నారాయణ గంగమ్మ రూ.41 వేల విలువ చేసే 606 గ్రాముల వెండి దీపారాధన కుందులను ఈఓకు అందజేశారు. మాజీ నారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ పాల్గొన్నారు.

క్లూస్ టీం వేలిముద్రలు సేకరణ

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో జరిగిన చోరీపై టీం సిబ్బంది సోమవారం చోరీ జరిగిన ఇంటిలో వేలిముద్రలు సేకరించినట్లు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ సోమవారం తెలిపారు, బాధితుడు అమరా వెంకటేశ్వర్లు(చిన్నన్న) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గృహసారథులే విజయసారథులు: వరికూటి

విశాలాంధ్ర-సింగరాయకొండ: రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి విజయసారథులుగా గృహసారథులు పనిచేయాలని కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. కాఫీ విత్ గృహసారథి కార్యక్రమంలో భాగంగా కాటిపాపల కాలనీ గృహసారథి దుర్గయ్య ఇంటికి మంగళవారం ఉదయం వరికూటి వెళ్ళారు. ఈకార్యక్రమంలో బాగంగా గృహసారథులు ఏవిధంగా పనిచేయాలి అన్న విషయంపై దిశానిర్దేశం చేశారు. గృహసారథులు దీక్షగా పనిచేసిన ప్రదేశాలలో పార్టీకి ఎదురు ఉండదు అని ఆయన గుర్తు చేశారు. కాటికాపరుల సమస్యలను తెలుసుకున్న వరికూటి ఆసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలను బడికి పంపే విషయంలో ఉన్న సమస్యపై జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌తో వరికూటి ఫోన్‌ద్వారా సంప్రదింపులు చేశారు. కాటిపాపలు తమ పిల్లలకు విద్యలో మెరుగుగా రాణించేందుకు వీలుగా సాయంత్రం వేళల్లో బోధించే ఉపాధ్యాయుని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి టౌన్ కన్వీనర్ పటేల్, దేవస్థానం కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, వైస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, సలీంభాషా, స్వాములు, తన్నీరు రామకృష్ణ, జానీ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.